RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 29 జూన్ 2025
quicktodaynews.com


# వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

## బోడుప్పల్‌లో సిమ్ లయన్ జిమ్ ప్రారంభించిన ఎంపీ

## హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, పలువురు ముఖ్యనేతలు



**బోడుప్పల్, జూన్29 (క్విక్ టుడే న్యూస్):**
ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలని, దీంతో సంపూర్ణ ఆరోగ్యవంతంగా జీవించవచ్చని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. బోడుప్పల్ ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన సిమ్ లయన్ జిమ్ ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. ప్రస్తుతం యాంత్రిక జీవనంలో అనారోగ్య సమస్యలతో బాధపడొద్దంటే కనీసం ప్రతి రోజూ ఒక గంటపాటు వ్యాయాయం చేయడం తప్పని సరి అని సూచించారు. రోగం వచ్చిన తర్వాత బాధపడే కంటే ముందుగానే జాగ్రత్త పడడం ఉత్తమంగా ఆయన అభివర్ణించారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండాలంటే వ్యాయామం కచ్చితం అని తెలిపారు. బోడుప్పల్ ప్రాంబోడుతవాసుల కోసం ఇక్కడ సిమ్ లయన్ జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా జిమ్ యజమాని జయసింహారెడ్డిని అభినందించారు. నాయకులందరినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, పూలకండ్ల జంగారెడ్డి, హరినాథ్ రెడ్డి, దానగళ్ల యాదగిరి, రంజిత్ రెడ్డి, రాపోలు ఉపేందర్, చంచల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.





RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
ఆదివారం 29 జూన్ 2025 quicktodaynews.com


# పీవీకి ఘన నివాళులు

## మాజీ ప్రధానమంత్రి, భారత రత్న నరసిం హారావు 104 జయంతి

## శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్



**అంబర్‌పేట, జూన్ 28 (క్విక్ టుడే న్యూస్):** భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 104వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఆధ్వర్యంలో పీవీ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీవీ నరసి ంహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలు నేడు ప్రపంచాన్ని ఏకం చేసిందన్నారు. ఆయన లోతైన మేధస్సు, అనేక భాషల్లో ప్రావీణ్యం, కవి, రచయితగా అపూర్వమైన ప్రతిభ దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞుడిగా కొనియాడారు. ఆధునిక భారత ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేసి, దేశాన్ని అభివృద్ధి మరియు వృద్ధి మార్గంలో నడిపించారని అన్నారు. ఆయన నాయకత్వంలో మన దేశం ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిందన్నారు. భారత మాతకి, తెలంగాణ ముద్దుబిడ్డగా, ఆయన దేశానికి చూపిన అపారమైన నిబద్ధత, స్థితప్రజ్ఞత, ధైర్యం, పట్టుదల తరతరాలకు స్ఫూర్తిగా నిలిపాయన్నారు. బలమైన, స్వయం సమృద్ధి భారతదేశాన్ని నిర్మించడంలో ఆయన కలలు నెరవేర్చేందుకు మనమందరం కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రమా కాంతారావు, లింగాల శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్, వెంకటేష్, వీరయ్య, శివ, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.




